తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
పేజీలు : 05
గురువారం
01 జనవరి 2026
Follow :




## గోల్డెన్ అవర్‌లో వైద్య సహాయం అందిస్తే రోడ్డు ప్రమాద మరణాలు తగ్గుతాయి

**ప్రమాద బాధితులను ఆసుపత్రికి చేర్చిన వారికి రూ.25 వేల నగదు బహుమతి**

**జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి**

మెయిన్‌లో..




## జనవరి 3 ,4 తేదీల్లో హైదరాబాద్‌లో ఎస్ఎఫ్ఐ జాతీయస్థాయి సెమినార్

**విద్యారంగంలో మతోన్మాద ప్రమాదంపైనే ప్రధానమైన చర్చలు**

**ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.రజనీకాంత్ టినాగరాజు**

మెయిన్‌లో..



## గజగజ వణికిస్తున్న చలి

**నారు పెరగడంపై రైతుల ఆవేదన**

**వరినాట్లు మరింత ఆలస్యమయ్యే అవకాశం**



**బొంరాస్‌పేట, డిసెంబర్ 31 (జనంసాక్షి) :** చలి తీవ్రత మనుషులపైనే కాదండోయ్.. వరి నారుమడులపై తీవ్ర ప్రభావం చూపడంతో గజగజ నారుమడులు వణికి పోతున్నాయి. గత కొన్ని రోజులుగా శీతల గాలులు వీస్తుండడంతో నారు మడులు పెరగడం లేదని,నాట్లు ఆలస్యం అవుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం 9 గంటలు గడిచిన, సూర్యోదయమైన చలి చంపేస్తోంది.పొగ మంచు కారణంగా రోడ్లపై వెళ్లే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.ప్రజలు చలి తీవ్రతకు ఇళ్ళలోనుండి బయటికి రావడానికి జరుగుతున్నారు.

# మాదాపూర్ సర్కిల్‌ను శేర్లింగంపల్లి జోన్‌లోనే కొనసాగించండి

**గ్రేటర్ కమిషనర్‌కు సిపిఎం డిమాండ్**

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 31 (జనంసాక్షి) :** మాదాపూర్ సర్కిల్‌ను శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని కొనసాగించాలని, శేరిలింగంపల్లి ప్రాంతానికి ఎంతో కీలకమైన మాదాపూర్ ను తీసుకువెళ్లి కూకట్పల్లి జోన్ లో కలపడం ఒక దిక్కుమాలిన చర్యగా శేరిలింగంపల్లి జోన్ సిపిఎం అభివర్ణించింది. ఈ మేరకు బుధవారం సిపిఎం జోన్ కార్యదర్శి చల్లా శోభన్ నేతృత్వంలో గ్రేటర్ కమిషనర్‌ను కలిసి పలు డిమాండ్లతో కూడిన మెమోరాండంను అందజేశారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లిలో మాట్లాడుతూ శేరిలింగంపల్లి ప్రాంతానికి ఎంతో కీలకంగా భావించదగిన, మరో కోణంలో గుండెకాయగా అభివర్ణించదగిన మాదాపూర్ ప్రాంతాన్ని తీసుకెళ్లి కూకట్పల్లి జోన్‌లో కలపడం ఎంతవరకు సమంజసం అని, ఇది రాష్ట్ర ప్రభుత్వం



తీసుకున్న తుగ్లచర్యగా వారు పేర్కొన్నారు. శేరిలింగంపల్లి అంటే మాదాపూర్, మాదాపూర్ అంటే శేరిలింగంపల్లి అని ఎప్పటినుంచో శేరిలింగంపల్లికి ఒక మకుటాయమానంగా విరాజిల్లుతున్న మాదాపూర్‌ను ఎవరి ప్రయోజనాల కోసం కూకట్పల్లిజోన్‌లో కలుపుతున్నారని చల్లా శోభన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు చందానగర్ సర్కిల్‌ని మార్చివేసి మియాపూర్ సర్కిల్‌గా ఏర్పాటు చేయడంలోని ఆంతర్యం ఎవరికి అర్థం కావడం లేదని, కాంగ్రెస్ పాలన సామాన్యుల కోసమా, ఏ ఎండకాగొడుగు పట్టే దిక్కుమాలిన రాజకీయ నాయకుల కోసమా అంటూ శోభన్ తదితరులు దుమ్మెత్తి పోశారు. శేరిలింగంపల్లిలో అడిగేవాడే లేడు అన్న చందంగా ప్రభుత్వ నిర్ణయాలు వెలువడుతున్నాయని, శేరిలింగంపల్లి ప్రజలు రోడ్లమీదకి రాకముందుకే ఉన్నతాధికారులు మేలుకుంటే మంచిదని, లేని పక్షంలో ప్రత్యక్ష ప్రజా పోరాటానికి అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జోన్ సిపిఎం కార్యవర్గ సభ్యులు వి. మాణిక్యం, కొంగరి కృష్ణ వరుణ్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి

**మండల అధికారులను కలిసిన కాస్లాబాద్ సర్పంచ్, వార్డు సభ్యులు**

**మోమిన్ పేట డిసెంబర్ 31 (జనంసాక్షి)** :మోమిన్‌పేట మండల తహసిల్దార్ రవీందర్ డిప్యూటీ తాసిల్దార్ సురేష్ ఎంపీడీవో స ృజన సాహితి లను మండల పరిధిలోని కాక్లాబాద్ గ్రామ సర్పంచ్ మధురవేణి మోహన్ ఉప సర్పంచ్ ఎర్ర రాములు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు షాలువలతో సత్కరించి స్వీట్లు తినిపించారు ఈ సందరరేగా మారుమూల గ్రామమైన కాస్తాబాద్ గ్రామానికి అత్యధిక నిధులు కేటాయించి అభివ ృద్ధి కోసం సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉండాలని అధికారులను వారు సూచించారు ప్రజాస్వామ్యంలో రాజకీయాలకతీతంగా గ్రామాల అభివ ృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మా గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివ ృద్ధి పరచడానికి తమ వంతు క ృషి ఎల్లప్పుడూ ఉండాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మైపాల్ రెడ్డి పిచ్చయ్య రాములు ఎన్ రవి మోహన్ తదితరులు అధికారులను కలిసిన వారిలో ఉన్నారు



## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**నిజామాబాద్ డీసీసీ అధ్యక్షులు కట్‌పల్లి నగేష్ రెడ్డి**



**నిజామాబాద్ బ్యూరో (జనంసాక్షి) :** ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం నింపాలని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్‌పలి నగేష్ రెడ్డి ఆకాంక్షించారు. రైతులకు తమ పంటపొలాల్లో అధిక దిగుబడులు రావాలని, వ్యాపారులకు తమ వ్యాపారాల్లో అధిక లాభాలు లభించాలని కోరారు. కొత్త సంవత్సరం శాంతి, సంపద, జిల్లావాసులకు ఆరోగ్యాన్ని కలిగిస్తుందని ఆశించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కో అడుగు అభివృద్ధిలో ముందుకు వేస్తూ ప్రయాణిస్తున్న తరుణంలో 2026లో మరింత పురోగతిని రాష్ట్ర ప్రజలకు అందిస్తూ, బడుగు బలహీనవర్గాల ప్రజలకు, అన్నివర్గాల ప్రజలకు సంక్షేమాలను చేరవేస్తుందని తెలిపారు.

## ప్రమాదాలకు చెక్ అభివృద్ధి కొరకు ఫ్లైఓవర్

- ఎల్బీనగర్ నుండి వార్డ్ అండ్ డీడ్ స్కూల్ వరకు
- ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం
- కొప్పుల నర్సింహ్మా రెడ్డి



**హయత్ నగర్, డిసెంబర్ 31 (జనంసాక్షి):** ఎల్బీనగర్, పనామా నుంచి వార్డ్ అండ్ డీడ్ స్కూల్ వరకు తరచూ జరుగుతున్న ప్రమాదాలను పూర్తిగా అరికట్టాలనే సంకల్పంతో, స్థానిక వ్యాపారస్తులకు, పరిసర కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 600 కోట్ల రూపాయల నిధులతో ఎలివేటెడ్ కారిడార్, ఫ్లైఓవర్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ముందడుగు వేసిందని ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు సంబంధించిన డి పీ ఆర్ లు త్వరలోనే అందుబాటులోకి రానున్నాయని, ఆ ప్రాంతాన్ని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి, స్థానికులలు, ఎల్బీనగర్ బిజెపి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కొప్పుల నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ ఈ కీలక అంశంపై మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ పార్లమెంట్ సమావేశాలలో జరుగుతున్న ప్రమాదాలను ప్రస్తావిస్తూ, స్థానిక సమస్యలను కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గట్కరి కి వివరించడంతో కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధుల మంజూరు సాధ్యమైందని వారు తెలిపారు. ఈ ఎలివేటెడ్ కారిడార్ ఫ్లైఓవర్ నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి స్పష్టం చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్ అండ్ బి ఈ ఈ రమేష్, ప్రాజెక్ట్ ఇంచార్జ్ ధర్మారెడ్డి, స్థానికులు పోచబోయిన కృష్ణ యాదవ్, సత్యనారాయణ రావు, బిజెపి నాయకులు కొత్త రవీందర్ గౌడ్, గుర్రం శ్రీనివాస్ రెడ్డి, మొరిశెట్టి సంతోష్ కుమార్, నాయిని శ్రీకాంత్ రెడ్డి, సిహెచ్ రవి, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, పాల్గొన్నారు.

### ఉప్పల్ జడ్సీని కలిసిన కాంగ్రెస్ కార్పొరేటర్లు

#### నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలను జడ్సీ దృష్టికి తెచ్చిన కార్పొరేటర్లు



**ఉప్పల్ డిసెంబర్ 31 (జనంసాక్షి):** జీహెచ్ఎంసీ ఉప్పల్ జోనల్ కమిషనర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన రాధిక గుప్తాను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ కార్పొరేటర్లు మర్యాద పూర్వకంగా కలిశారు. బుధవారం ఉప్పల్ జోనల్ కార్యాలయంలో జడ్సీ రాధిక గుప్తాను ఉప్పల్, చర్లపల్లి, కాప్రా కార్పొరేటర్లు మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి, బొంతు శ్రీదేవి ,స్వర్ణరాజు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం గురించి వివరించడమే కాకుండా ఇక్కడ ఉన్న ప్రధాన సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి జడ్సీ దృష్టికి తెచ్చారు.

#### నూతన సంవత్సర వేళ

### పారిశుధ్య కార్మికులకు ఘన సత్కారం

#### మాజీ కౌన్సిలర్ కమ్మ లక్ష్మీ నాగేశ్వరరావు



**రాజేంద్రనగర్, డిసెంబర్ 31(జనంసాక్షి):** పారిశుధ్య కార్మికుల సేవలు అమూల్యమని మణికొండ 20 వార్డు మాజీ కౌన్సిలర్ కమ్మ లక్ష్మీ నాగేశ్వర రావు పేర్కొన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మాజీ కౌన్సిలర్ దంపతులు బుధవారం వారి నివాసంలో పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. తన నివాస ప్రాంగణంలో సుమారు 400 మందికి పైగా కార్మికులు, కింది స్థాయి అధికారులకు భోజన సదుపాయం కల్పించి నూతన సంవత్సర కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా 350 మందికి పైగా మహిళా కార్మికులకు చీరలు, స్వీట్ బాక్సులు, పురుష కార్మికులకు డ్రెస్ మెటీరియల్, స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే 50 మంది కింది స్థాయి అధికారులకు ఫ్లాస్క్ లు, స్వీట్ బాక్సులు అందజేశారు. పారిశుధ్య కార్మికుల సేవలు అమూల్యమని పేర్కొన్న లక్ష్మీ నాగేశ్వర రావు, వచ్చే ఏడాది అందరికీ శుభం కలగాలని ఆకాంక్షించారు. తమ సేవలను గుర్తించినందుకు కార్మికులు కౌన్సిలర్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైతన్య, జగదీష్ బాబు, కె. సురేంద్రరెడ్డి, బ్రహ్మాజీ, షబ్బీర్ పాల్గొన్నారు.

### శుభకార్యాంలో సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి

**తాండూరు డిసెంబర్ 31 (జనంసాక్షి):** యాలాల మండలం దేవనూర్ గ్రామా నికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువనాయకులు కర్రెల మొగులప్ప కూతురి ఫంక్షన్ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆహ్వానం మేరకు ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డిహజరై య్యారు .ఈ సందర్భంగా చిన్నారిని శ్రీనివాస్ రెడ్డి ఆశీర్వదించారు. అనంతరం పార్టీ యువనాయకులు శ్రీనివాస్ రెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు , యువ నాయకులు , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కుటుంబ సభ్యులు ఉన్నారు.



### వినూత్నంగా నూతన సంవత్సర వేడుకలు



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 31(జనంసాక్షి):** సామాన్యంగా నూతన సంవత్సర వేడుకలంటే విందులు, పార్టీలు, మద్యంతో జరుపుకోవడమే ఆనవాయితీగా మారింది. కానీ ఇబ్రహీంపట్నం ప్రాంతానికి చెందిన ప్రముఖ సంఘసేవకుడు, టీఎస్ఆర్టీసీ కండక్టర్ బజారు భిక్షపతి మాత్రం ఈసారి వినూత్నంగా జరుపుకున్నాడు. ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న మోడల్ స్కూల్ విద్యార్థుల మధ్యే కేక్ కట్ చేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపాడు. ఈ కార్యక్రమం ద్వారా నేటి యువతకు ఒక మంచి సందేశం ఇచ్చాడు భిక్షపతి. “నూతన సంవత్సర వేడుకలు విద్యార్థులతో, అనాథలతో లేదా వృద్ధులతో జరుపుకోవడం ఎంతో ఆనందదాయకం. అలా చేస్తే సమాజానికి మంచి జరుగుతుంది” అని ఆయన సూచించారు. బస్సులోనే విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన ఈ సందేశాన్ని అందరికీ చేరవేశారు. సంఘసేవతోపాటు ఆర్టీసీ కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న భిక్షపతి, ఇలాంటి కార్యక్రమాలతో ప్రయాణికులను ఆకర్షిస్తూ టీఎస్ఆర్టీసీ సంస్థకు మంచి పేరు తెచ్చిపెడుతున్నాడు. గతంలోనూ అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించిన ఆయన, ఈసారి బస్సు ప్రయాణికుల మధ్యలోనే నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడం అందర్నీ ఆలోచిం పజే స్తున్నాడు. ఈ వినూత్న కార్యక్రమం సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడ ంతో పలువురు భిక్షపతిని అభినందిస్తున్నారు. సమాజంలో మంచి విలువల ను పంచే ఇలాంటి చొరవలు మరిన్ని రావాలని అందరూ కోరుకుంటున్నారు.

### మృతుని కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు

### రావులపల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి ఆర్థిక సహాయం



**మర్పల్లి డిసెంబర్ 31 (జనంసాక్షి):** మండల పరిధిలోని జంషాద్ పూర్ గ్రామానికి చెందిన మొహ్మద్ కరీముద్దీన్ ఆకస్మికంగా మరణించడు. విషయ ం తెలుసుకున్న బి ఆర్ యస్ పార్టీ నాయకులు ద్వారా తెలుసుకున్న పార్టీ మర్పల్లి మండల అధ్యక్షులు, రావులపల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి వారి కుటుం బానికి ప్రగాఢ సానుభూతి తెలియ పరిచి, అంత్యక్రియల కొరకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయం పంపడంతో జంషాద్ పూర్ గ్రామ సర్పంచ్ మొహమ్మద్ ముజాఫర్, ఉపసర్పంచ్ ప్రభు యాదవ్, పార్టీ నాయకులు మృతుని సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సైఫోద్దీన్ జావీద్, బోయిని మల్లేశం, గొల్ల దత్తు, మొహ మ్మద్ ఖాజామైనొద్దీన్, సర్దార్, నరేష్, బోయిని జనార్దన్, మ్యాతారి రాములు, నరేష్, యాదవ్ తదితరులు పాల్గొన్నారు

### ఆగపల్లి గ్రామ ఉప సర్పంచ్ రమేశ్‌ని సన్మానించిన తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి రమేశ



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 31(జనంసాక్షి) :** ఇటీవలే జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మంచాల మండలం ఆగపల్లి గ్రామ ఉప సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించిన యాట రమేశ్ ని బుధవారం వారి నివాసం లో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజరి రమేశ,. ఈ కార్యక్రమంలో పూజరి బాల్‌రాజ్, లోకేశ్‌రాజ్,పాల్గొన్నారు.

### నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



**మల్కాజిగిరి డిసెంబర్ 31 (జనంసాక్షి):** మల్కాజిగిరి మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ను బుధవారం మిర్జాల్‌గూడ లో గల ఎస్వీ కన్వెన్షన్ హాల్లో మున్నూరు కాపు సంఘం ప్రతినిధి ఆదం విజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదం విజయ్ కుమార్ మాట్లాడుతూ, మున్నూరు కాపులు అన్ని రంగాలలో రాణించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం మల్కాజిగిరి అధ్యక్షులు గుండా నిరంజన్, ప్రధాన కార్యదర్శి శశాంక్, రాములు, జ్ఞానేశ్వర్, మల్లికార్జున్, తోట కృష్ణ ,సిరిగిరి రాజు, శ్రీకాంత్, రఘువీర్, నరేష్, హరీష్ ,కిషోర్, శశికాంత్ పాల్గొన్నారు.

### కాప్రా సర్కిల్ నూతన డీసిను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**కాప్రా డిసెంబర్ (జనంసాక్షి) :** కాప్రా సర్కిల్ నూతన డిప్యూటీ కమిషన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన శ్రీహరిని మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీ విఠల్ నాయక్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు, కాప్రా డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీ తన్నీరు శ్రీహరి, సంతోష్ చారి, జగదీష్, షాబుద్దీన్, రిజ్వాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ' పట్నం ' నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

- **2026 నూతన సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలి**
- **కొత్త సంవత్సరంలో అందరూ కొత్త ఆశలతో ముందుకు సాగాలి**
- **చెడును వదిలిపెట్టి... మంచిని స్వీకరించాలి**
- **పెద్ద అంబర్పేట్ మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి**

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 31 (జనంసాక్షి) :** 2026 నూతన సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని పెద్ద అంబర్పేట్ మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి ఆకాంక్షించారు. 2026 నూతన సంవత్సరం పురస్కరించుకొని వారు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజానీకానికి, పెద్ద అంబర్పేట్ డివిజన్ ప్రజలకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. ఈ 2026వ సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి పౌరునికి చేరుతూ నూతన సంవత్సరం నూతన ఆలోచనలతో ప్రతి ఒక్కరూ అభివృద్ధిలోకి రావాలని అందరి ఆకాంక్షలు నెరవేరాలని తాము ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. 2025 ఏడాదిలో ఎదురైన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని నూతన ఏడాదిలో మరింత పట్టుదల కృషితో సవాళ్ళను అధిగమించి విజయాలను కైవసం చేసుకోవాలని అన్నారు. కొత్త సంవత్సరంలో అందరూ కొత్త ఆశలతో ముందుకు సాగాలని అన్నారు. కొత్త సంవత్సరంలో ప్రజలంతా సుఖ,సంతోషాలతో పాడిపంటలతో, అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ ఏడాది ప్రజల జీవితాల్లో సుఖ,సంతోషాలు కలిగి ఆయురా రోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ నూతన సంవత్సరంలో నూతన ఆలోచన విధానంతో ముందుకెల్లాలని అన్నారు. 2026 సంవత్సరం ప్రజల ఆనందాల సంవత్సరం కావాలని, ప్రతి ఇంటా సుఖ,సంతోషాలు వెల్లివిరియాలని, సిరిసంపదలు సమృద్ధిగా కలగాలని ఆకాంక్షించారు. గత అనుభవాలను నెమరు వేసుకుంటూ పొరపాట్లకు తావు లేకుండా నూతన ఆలోచనలతో ప్రజలంతా ముందుకు సాగాలన్నారు. 2026 నూతన సంవత్స రం ప్రతి ఒక్కరికీ గెలుపు నంధించే సంవత్సరం కావాలని కోరుకుంటూ ప్రజలందరికీ వారు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ తమకంటూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని వాటిని సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. ప్రజలందరికీ వారు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



# ఉప్పల్ నియోజగవర్గ వాసులకి దళిత రత్న అవార్డులు

**మాస శేఖర్ అధ్వర్యంలో ఎంఎల్ఏ చేతుల మీదుగ అవార్డుల అందజేత**



**ఉప్పల్ డిసెంబర్ 31 (జనంసాక్షి):** చిలకనగర్ డివిజన్ దళితుల అభివృద్ధికై పటుపడిన నయకులకి దళిత రత్న అవార్డు దక్కింది. దళితుల ఎదుగుదలకు సహకరించిన పెద్దలు వారు చెస్తున్నా సేవను గుర్తించి ఇవ్వడం జరిగింది. షెడ్యూలు కులాల హక్కుల పరిరక్షణ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మాస శేఖర్ ఆధ్వర్యంలో స్థానిక ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా దళితరత్న అవార్డు అందజేశారు. దళిత రత్న అవార్డు అందుకున్నా వారిలో కోంద్ర రాములు,పొడిశెట్టి కృష్ణ,కొంగర రామచంద్రం, దేవి పురుషోత్తం,పడిగం రాంనర్సయ్య ,మొగిలిపాక రామచంద్రం,పారుపల్లి నరసింహ, కట్టా భాస్కర్ లు ఉన్నారు. తదనంతరం అవార్డు తీసుకున్న వారు మట్లాడుతు మమ్ములని వెనకుండి నడిపించిన మాస శేఖర్ కి దన్యవాదాలు తెలుపుతు,భవిష్యత్తులో మాస శేఖర్ ఎల్లావేలల తోడుంటమన్నారు. ఈ కార్యక్రమంలో చిల్కానగర్ మాల సంఘం ఉపాధ్యక్షుడు అనుముల వీర,మాల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి మంచినీళ్ల శ్రీనివాస్, మాదరి తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర నాయకుడు కోంద్ర పాల్గొన్నారు.

# రోడ్ సేఫ్టీ మీటింగ్‌కు హాజరైన జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి

**శామీర్ పేట్, డిసెంబర్ 31 (జనంసాక్షి):** అంతాయిపల్లి లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రోడ్ సేఫ్టీ మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన రోడ్ సేఫ్టీ మీటింగ్‌లో జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సమా వేశంలో డిప్యూటీ కమిషనర్ మనోహర్ ,జిల్లా డిటిఓ రఘునందన్ గౌడ్ ,ఆర్ అండ్ బి విభాగం ఈఈ శ్రీనివాస్ మూర్తి ,జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి లు సహా పలువురు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా రోడ్ సేఫ్టీ మాసం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు,ప్రజలకు అవగాహన కల్పించే విధానాలు,రవాణా నియమాల అమలు పటిష్టతపై అధికారుల మధ్య సమగ్రంగా చర్చ జరిగింది. జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల కారణాలను విశ్లేషించి,వాటిని తగ్గించేందుకు తీసుకోవాల్సిన తక్షణ మరియు దీర్ఘకాలిక చర్యలపై అధికారులు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. విద్యార్థులు,ఉద్యోగులు,డ్రైవర్లు,వివిధ సంస్థలు మరియు ప్రజలను భాగస్వామ్యం చేస్తూ రోడ్ సేఫ్టీపై అవగాహన సదస్సులు, ర్యాలీలు,శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని నిర్ణయించారు. జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ..రోడ్ సేఫ్టీ మాసం సందర్భంగా రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గారి ఆదేశాలమేరకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రమాదాల సంఖ్యను తగ్గించడమే లక్ష్యంగా కార్యక్రమాలు రూపొందించాలని అధికారులను కోరారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని,ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించినప్పుడే ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ముఖ్యంగా హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం,వేగ నియంత్రణ,మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. అలాగే బ్లాక్ స్పాట్ల గుర్తింపు,రోడ్ల మరమ్మతులు,సూచిక బోర్డుల ఏర్పాటు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ సమావేశం ద్వారా రోడ్ సేఫ్టీ మాసంలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై స్పష్ట మైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించడంతో పాటు ,ప్రజల ప్రాణ భద్రతే ప్రధాన లక్ష్యంగా అధికారులు సాగాలని నిర్ణయించారు.



# ఈరోడ్డుకు దిక్కెవరు

**అధ్వానంగా మారిన రోడ్డు**

**సర్పంచ్ సాబ్ జరాదేకో**



ఈరహదారిగుంట పోతుంటే చుక్కలు కనిపిస్తున్నాయి గర్భని బాలింతలు ఈ రోడ్డు గుంట పోవాలంటే చాలా ఇబ్బందిగా గురవుతున్నారు పూర్తిగా కంకర తేలి బండి ముందుకు సాగని పరిస్థితి ఎదురయింది వీరన్న పేట నుంచి ఘనపూర్ గేటు వరకు ఇదే దుస్థితి ఎదురయింది గత సంవత్సరాల నుంచి నాయకులకు చెపుతున్న పటించుకోవడంలేదు సర్పంచ్ సబ్ జరదేకోఅని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

# కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తాం

**టీపీసీసీ రాష్ట్ర ఆదివాసీ వైస్ చైర్మన్ కురాకుల మల్లికార్జున్**



**కాప్రా, డిసెంబర్ 31 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామని టీపీసీసీ రాష్ట్ర ఆదివాసీ కాంగ్రెస్ వైస్ చైర్మన్ కురాకుల మల్లికార్జున్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో రాష్ట్ర ఆదివాసీ కాంగ్రెస్ వైస్ చైర్మన్ గా నియామకం చేసినందుకు రాహుల్ గాంధీకి ,ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే కి , ప్రధాన కార్యదర్శి కేసీ. వేణుగోపాల్ కి, రాష్ట్ర ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్ కి , సీఎం రేవంత్ రెడ్డి కి,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి,ఆల్ ఇండియా ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ విక్రాంత్ భూరియ కి, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ కి,ఉప్పల్ నియోజికవర్గం ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి కి,కృతజ్ఞ తలు తెలియజేస్తున్నాను. గతంలో పది జిల్లాలకు ఆదివాసి కాంగ్రెస్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ కోఆర్డినేటర్ గా పనిచేయడం జరిగిం దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను గిరిజన తండాలకు గూడాలకు తీసుకెళుతామని అన్నారు.

# జాతీయ స్పోర్ట్స్ ఏరోబిక్స్‌లో తెలంగాణ చిన్నారుల సత్తా



**విజేతలను అభినందించిన డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి**



**ఉప్పల్, డిసెంబర్ 31 (జనంసాక్షి):** స్పోర్ట్స్ ఏరోబిక్స్ ఫిట్నెస్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన మూడవ జాతీయ స్పోర్ట్స్ ఏరోబిక్స్ ఫిట్నెస్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ చిన్నారులు అద్భుత విజయాలు సాధించి రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. డిసెంబర్ 27 నుంచి 29 వరకు తమిళనాడు రాష్ట్రం సేలం నగరంలో జరిగిన ఈ జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ జట్టు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని ఛాంపియన్‌షిప్ ట్రోఫీని సొంతం చేసుకుంది. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డితో కలిసి విజేత చిన్నారులను ఘనంగా అభినందించారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని పేర్కొంటూ, భవిష్యత్‌లో అంతర్జాతీయ స్థాయిలోనూ తెలంగాణ క్రీడాకారులు సత్తా చాటాలని ఆకాంక్షించారు. ఈ విజయానికి స్పోర్ట్స్ ఏరోబిక్స్ ఫిట్నెస్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అధ్యక్షులు ఇస్మాయిల్, జనరల్ సెక్రటరీ రాజాసింగ్, అడ్వైజర్ డేవిడ్, జీహెచ్ఎంసీ జిమ్నాస్టిక్స్ కోచ్ హనుమాన్ నాయక్ (లాలాపేట్ జయశంకర్ ఇండోర్ స్టేడియం) ల కృషి ప్రశంసనీయం. పతకాలు సాధించిన క్రీడాకారులు: ఆర్. గ్రీషిక (గోల్డ్), బూరి ఎలినా (గోల్డ్), సునిధి చంద్ర (గోల్డ్), కనిష్క (గోల్డ్), సహస్ర (గోల్డ్), వైశాలి (గోల్డ్), మిష (సిల్వర్), అనన్వీర్ జైన్ (సిల్వర్), సంతోష్ (బ్రాంజ్), కమల (బ్రాంజ్). తెలంగాణ క్రీడా ప్రతిభకు ఈ ఘన విజయం మరో మైలురాయిగా నిలిచిందని క్రీడా వర్గాలు అభిప్రాయపడ్డాయి.

# దశలవారీగా సమస్యల పరిష్కారం

**దిల్వార్ గూడ గ్రామ సర్పంచ్ మంజుల ఛత్రు నాయక్**



**మహేశ్వరం,డిసెంబర్31(జనంసాక్షి):** దిల్వార్ గూడ గ్రామ సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామని గ్రామ సర్పంచ్ మంజుల ఛత్రు నాయక్ అన్నారు. బుధవారం దిల్వార్ గూడ గ్రామ పంచాయతీ పరిధిలోని కోళ్ల పడకల్ పెద్ద గోల్కొండ రహదారికి ఇరువైపుల ఉన్న ముండ్ల చెట్లను తొలగించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మంజుల ఛత్రు నాయక్ మాట్లాడుతూ...దిల్వార్ గూడ గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పన కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు.

# ' పట్నం ' నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

- **2026 నూతన సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలి**
- **కొత్త సంవత్సరంలో అందరూ కొత్త ఆశలతో ముందుకు సాగాలి**
- **చెడును వదిలిపెట్టి... మంచిని స్వీకరించాలి**
- **పెద్ద అంబర్పేట్ మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి**

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 31 (జనంసాక్షి) :** 2026 నూతన సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని పెద్ద అంబర్పేట్ మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి ఆకాంక్షించారు. 2026 నూతన సంవత్సరం పురస్కరించుకొని వారు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజానీకానికి, పెద్ద అంబర్పేట్ డివిజన్ ప్రజలకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. ఈ 2026వ సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి పౌరునికి చేరుతూ నూతన సంవత్సరం నూతన ఆలోచనలతో ప్రతి ఒక్కరూ అభివృద్ధిలోకి రావాలని అందరి ఆకాంక్షలు నెరవేరాలని తాము ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. 2025 ఏడాదిలో ఎదురైన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని నూతన ఏడాదిలో మరింత పట్టుదల కృషితో సవాళ్ళను అధిగమించి విజయాలను కైవసం చేసుకోవాలని అన్నారు. కొత్త సంవత్సరంలో అందరూ కొత్త ఆశలతో ముందుకు సాగాలని అన్నారు. కొత్త సంవత్సరంలో ప్రజలంతా సుఖ,సంతోషాలతో పాడిపంటలతో, అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ ఏడాది ప్రజల జీవితాల్లో సుఖ,సంతోషాలు కలిగి ఆయురా రోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ నూతన సంవత్సరంలో నూతన ఆలోచన విధానంతో ముందుకెల్లాలని అన్నారు. 2026 సంవత్సరం ప్రజల ఆనందాల సంవత్సరం కావాలని, ప్రతి ఇంటా సుఖ,సంతోషాలు వెల్లివిరియాలని, సిరిసంపదలు సమృద్ధిగా కలగాలని ఆకాంక్షించారు. గత అనుభవాలను నెమరు వేసుకుంటూ పొరపాట్లకు తావు లేకుండా నూతన ఆలోచనలతో ప్రజలంతా ముందుకు సాగాలన్నారు. 2026 నూతన సంవత్స రం ప్రతి ఒక్కరికీ గెలుపు నంధించే సంవత్సరం కావాలని కోరుకుంటూ ప్రజలందరికీ వారు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ తమకంటూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని వాటిని సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. ప్రజలందరికీ వారు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



# రోడ్ సేఫ్టీ మీటింగ్‌కు హాజరైన జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి

**శామీర్ పెట్, డిసెంబర్ 31 (జనంసాక్షి):** అంతాయిపల్లి లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రోడ్ సేఫ్టీ మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన రోడ్ సేఫ్టీ మీటింగ్‌లో జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సమా వేశంలో డిప్యూటీ కమిషనర్ మనోహర్ ,జిల్లా డిటిఓ రఘునందన్ గౌడ్ ,ఆర్ అండ్ బి విభాగం ఈఈ శ్రీనివాస్ మూర్తి ,జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి లు సహా పలువురు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా రోడ్ సేఫ్టీ మాసం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు,ప్రజలకు అవగాహన కల్పించే విధానాలు,రవాణా నియమాల అమలు పటిష్టతపై అధికారుల మధ్య సమగ్రంగా చర్చ జరిగింది. జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల కారణాలను విశ్లేషించి,వాటిని తగ్గించేందుకు తీసుకోవాల్సిన తక్షణ మరియు దీర్ఘకాలిక చర్యలపై అధికారులు అభిప్రాయాలు వ్యక్తం చేశారు.విద్యార్థులు,ఉద్యోగులు,డ్రైవర్లు,వివిధ సంస్థలు మరియు ప్రజలను భాగస్వామ్యం చేస్తూ రోడ్ సేఫ్టీపై అవగాహన సదస్సులు, ర్యాలీలు,శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని నిర్ణయించారు.జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ..రోడ్ సేఫ్టీ మాసం సందర్భంగా రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గారి ఆదేశాలమేరకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రమాదాల సంఖ్యను తగ్గించడమే లక్ష్యంగా కార్యక్రమాలు రూపొందించాలని అధికారులను కోరారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని,ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించినప్పుడే ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ముఖ్యంగా హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం,వేగ నియంత్రణ,మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.అలాగే బ్లాక్ స్పాట్ల గుర్తింపు,రోడ్ల మరమ్మతులు,సూచిక బోర్డుల ఏర్పాటు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.ఈ సమావేశం ద్వారా రోడ్ సేఫ్టీ మాసంలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై స్పష్ట మైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించడంతో పాటు ,ప్రజల ప్రాణ భద్రతే ప్రధాన లక్ష్యంగా అధికారులు సాగాలని నిర్ణయించారు.



# జాతీయ స్పోర్ట్స్ ఏరోబిక్స్‌లో తెలంగాణ చిన్నారుల సత్తా





**విజేతలను అభినందించిన డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి**

**ఉప్పల్, డిసెంబర్ 31 (జనంసాక్షి):** స్పోర్ట్స్ ఏరోబిక్స్ ఫిట్నెస్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన మూడవ జాతీయ స్పోర్ట్స్ ఏరోబిక్స్ ఫిట్నెస్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ చిన్నారులు అద్భుత విజయాలు సాధించి రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. డిసెంబర్ 27 నుంచి 29 వరకు తమిళనాడు రాష్ట్రం సేలం నగరంలో జరిగిన ఈ జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ జట్టు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని ఛాంపియన్‌షిప్ ట్రోఫీని సొంతం చేసుకుంది. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డితో కలిసి విజేత చిన్నారులను ఘనంగా అభినందించారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని పేర్కొంటూ, భవిష్యత్‌లో అంతర్జాతీయ స్థాయిలోనూ తెలంగాణ క్రీడాకారులు సత్తా చాటాలని ఆకాంక్షించారు. ఈ విజయానికి స్పోర్ట్స్ ఏరోబిక్స్ ఫిట్నెస్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అధ్యక్షులు ఇస్మాయిల్, జనరల్ సెక్రటరీ రాజాసింగ్, అడ్వైజర్ డేవిడ్, జీహెచ్ఎంసీ జిమ్నాస్టిక్స్ కోచ్ హనుమాన్ నాయక్ (లాలాపేట్ జయశంకర్ ఇండోర్ స్టేడియం) ల కృషి ప్రశంసనీయం. పతకాలు సాధించిన క్రీడాకారులు: ఆర్. గ్రీషిక (గోల్డ్), బూరి ఎలినా (గోల్డ్), సునిధి చంద్ర (గోల్డ్), కనిష్క (గోల్డ్), సహస్ర (గోల్డ్), వైశాలి (గోల్డ్), మిష (సిల్వర్), అనస్వీర్ జైన్ (సిల్వర్), సంతోష్ (బ్రాంజ్), కమల (బ్రాంజ్). తెలంగాణ క్రీడా ప్రతిభకు ఈ ఘన విజయం మరో మైలురాయిగా నిలిచిందని క్రీడా వర్గాలు అభిప్రాయపడ్డాయి.

# ఉప్పల్ నియోజగవర్గ వాసులకి

## దళిత రత్న అవార్డులు

**మాస శేఖర్ అధ్వర్యంలో ఎంఎల్ఏ చేతుల మీదుగ అవార్డుల అందజేత**



**ఉప్పల్ డిసెంబర్ 31 (జనంసాక్షి):** చిలకనగర్ డివిజన్ దళితుల అభివృద్ధికై పటుపడిన నయకులకి దళిత రత్న అవార్డు దక్కింది.దళితుల ఎదుగుదలకు సహకరించిన పెద్దలు వారు చెస్తున్నా సేవను గుర్తించి ఇవ్వడం జరిగింది. షెడ్యూలు కులాల హక్కుల పరిరక్షణ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మాస శేఖర్ ఆధ్వర్యంలో స్థానిక ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా దళితరత్న అవార్డు అందజేశారు. దళిత రత్న అవార్డు అందుకున్నా వారిలో కోంద్ర రాములు,పొడిశెట్టి కృష్ణ,కొంగర రామచంద్రం, దేవి పురుషోత్తం,పడిగం రాంనర్సయ్య ,మొగిలిపాక రామచంద్రం,పారుపల్లి నరసింహ, కట్టా భాస్కర్ లు ఉన్నారు.తదనంతరం అవార్డు తీసుకున్న వారు మట్లాడుతు మమ్ములని వెనకుండి నడిపించిన మాస శేఖర్ కి దన్యవాదాలు తెలుపుతు,భవిష్యత్తులో మాస శేఖర్ ఎల్లావేలల తోడుంటమన్నారు.ఈ కార్యక్రమంలో చిల్కానగర్ మాల సంఘం ఉపాధ్యక్షుడు అనుముల వీర,మాల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి మంచినీళ్ల శ్రీనివాస్, మాదరి తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర నాయకుడు కోంద్ర పాల్గొన్నారు.

# ఈరోడ్డుకు దిక్కెవరు

**అధ్వానంగా మారిన రోడ్డు**

**సర్పంచ్ సాబ్ జరాదేకో**



ఈరహదారిగుంట పోతుంటే చుక్కలు కనిపిస్తున్నాయి గర్భిని బాలింతలు ఈ రోడ్డు గుంట పోవాలంటే చాలా ఇబ్బందిగా గురవుతున్నారు పూర్తిగా కంకర తేలి బండి ముందుకు సాగని పరిస్థితి ఎదురయింది వీరన్న పేట నుంచి ఘనపూర్ గేటు వరకు ఇదే దుస్థితి ఎదురయింది గత సంవత్సరాల నుంచి నాయకులకు చెపుతున్న పటిం చుకోవడంలేదు సర్పంచ్ సబ్ జరదేకోఅని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

# కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తాం

**టీపీసీసీ రాష్ట్ర ఆదివాసీ వైస్ చైర్మన్ కురాకుల మల్లికార్జున్**



**కాప్రా, డిసెంబర్ 31 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామని టీపీసీసీ రాష్ట్ర ఆదివాసీ కాంగ్రెస్ వైస్ చైర్మన్ కురాకుల మల్లికార్జున్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో రాష్ట్ర ఆదివాసీ కాంగ్రెస్ వైస్ చైర్మన్ గా నియామకం చేసినందుకు రాహుల్ గాంధీకి ,ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే కి , ప్రధాన కార్యదర్శి కేసీ. వేణుగోపాల్ కి, రాష్ట్ర ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్ కి , సీఎం రేవంత్ రెడ్డి కి,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి,ఆల్ ఇండియా ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ విక్రాంత్ భూరియ కి, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ కి,ఉప్పల్ నియోజికవర్గం ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి కి,కృతజ్ఞ తలు తెలియజేస్తున్నాను. గతంలో పది జిల్లాలకు ఆదివాసి కాంగ్రెస్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ కోఆర్డినేటర్ గా పనిచేయడం జరిగిం దన్నారు. రాష్ట ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను గిరిజన తండాలకు గూడాలకు తీసుకెళుతామని అన్నారు.

# దశలవారీగా సమస్యల పరిష్కారం

**దిల్వార్ గూడ గ్రామ సర్పంచ్ మంజుల ఛత్రు నాయక్**



**మహేశ్వరం,డిసెంబర్31(జనంసాక్షి):** దిల్వార్ గూడ గ్రామ సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామని గ్రామ సర్పంచ్ మంజుల ఛత్రు నాయక్ అన్నారు. బుధవారం దిల్వార్ గూడ గ్రామ పంచాయతీ పరిధిలోని కోళ్ల పడకల్ పెద్ద గోల్కొండ రహదారికి ఇరువైపుల ఉన్న ముండ్ల చెట్లను తొలగించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మంజుల ఛత్రు నాయక్ మాట్లాడుతూ...దిల్వార్ గూడ గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పన కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు.